# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక,మట్టి లభ్యతపై చర్యలు చేపట్టాలి




ప్రజాజ్యోతి

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

శనివారం 19 జూలై 2025 పేజీలు : 10




# తెలంగాణ సంక్షేమంలో దేశానికే రోల్ మోడల్

- పాలమూరు బిడ్డ మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉండటం ఖాయం
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో విద్యార్థుల సములా మార్పు
- మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- దేశంలోనే వరి పండించడంలో తెలంగాణ అగ్రగామి
- తొలి సంవత్సరంలో రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిది
- రైతులకు రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు జమ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రస్తుతం కొనసాగుతుంది ఇంద్రమ్మ ప్రభుత్వం
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఎంపీ మల్లురవి
- సన్న వడ్లాలకు బోనస్ ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ కి దక్కుతుంది
- పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీహరి
- మహిళా సాధికారత.. మహిళల అభివృద్ధికి కృషి
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ


2




# గద్వాల జిల్లా ను డ్రగ్స్ రహితగా మారుద్దాం



మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వెయ్యాలి

జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి

## ప్రజా జ్యోతి వార్త ఎఫెక్ట్
# పిఎసిఎస్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



# తెలంగాణ సంక్షేమంలో దేశానికే రోల్ మోడల్





నాగర్ కర్నూల్ జులై 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రం సంక్షేమం పథకాలు అమలు చేయడంలో దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని, మరో 20 సంవత్సరాలు పాలమూరు బిడ్డ అధికారంలో ఉండడం ఖాయమని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జడ్పోల్ గ్రామంలో 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను సహచర మంత్రులు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా కార్పొరేట్ నిరుపేద విద్యార్థులకు విద్యా అందించడం లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను రూపకల్పన చేయడం జరిగిందని సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో రైతులు పండించిన వరి పండించడంలో దేశానికే రోల్ మోడల్ గా అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుల పక్షపాతిగా ఉంటూ, రైతు భరోసా కింద 70 లక్షల రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందా లేదా? అని.. సభ ముఖంగా రైతులకు సూటిగా ముఖ్య మంత్రి ప్రశ్నించగా! రైతుల నుంచి సమాధానం రైతు భరోసా వచ్చింది వచ్చింది అని సమాధానం వచ్చింది. అధికారంలో వచ్చిన సంవత్సరంలోనే ఎన్నో ఇబ్బందులు ఉన్న అన్నిటిని అధిగమిస్తూ, రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అదేవిధంగా కొల్లాపూర్ లో 170 కోట్లతో ఇండ్లు నిర్మించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సన్నాలకు500 బోనస్ ఇచ్చిన ఇచ్చిన ఘనత ప్రభుత్వానిదేఅన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని 2,671 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆరు కోట్ల 33 లక్షల విలువైన చెక్కులను నేడు అందజేశామన్నారు. పాలమూరు బిడ్డ మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటూ, ఇక్కడ నుంచే పాలన జరుపుతూ, పాలమూరు జిల్లా అంటే వలసలు కూలీలు జిల్లా కాదని అభివృద్ధి చెందిన జిల్లా అని నిరూపిస్తామన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్నది ఇందిరమ్మ రాజ్యం ప్రభుత్వమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలోని కటిక నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలతో ఎంతో లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నాగర్కర్నూల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళా సాధికారతకు మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. మా హయాంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామన్నారు అదేవిధంగా పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీహరి మాట్లాడుతూ సన్నాపడ్డాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత సీఎం రేవతి రెడ్డికి దక్కిందన్నారు. సంక్షేమానికి సీఎంరేవంత్ రెడ్డి చేసిన ఆలోచనలు మరెవ్వరు చేయలేరని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. గతంలో ఉన్న సర్కారు మహిళల వడ్డీ లేని రుణాలకు వడ్డీ కట్టలేదని ఇప్పుడున్న ఇందిరమ్మ ప్రభుత్వం మహిళల వడ్డీరేని రుణాలకు వడ్డీ కట్టుతుందని పూర్తిగా మహిళా సాధికారత కు కట్టుబడి, దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపూడి రాజేష్ రెడ్డి, ఎంపీ మల్లురవి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకులు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట** : మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోడుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశిం చారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు. వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.10 వ తరగతి లోని వెళ్ళి తెలుగులో పోతన పద్యం అడిగారు. పద్యం చదవడమే కాకుండా బావం కూడా అర్థం చేసుకోవాలని మాతృభాష లో ఎన్నో ధర్మ సూక్తులు ఉంటాయనీ వాటి ద్వారా మన జీవితం లో ఎన్నో నేర్చుకోవచ్చు. అందుకే తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం అర్థం నేర్చుకోవాలని నిత్య జీవితం లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యా ర్థులకు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి ఎంత, సాధారణంగా ఎలాంటి కేస్ లు వస్తాయని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. సీజనల్ వ్యాధులు వివిధ అంటూ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడికల్ పరికరాలు అన్ని పిఎచ్సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మార్కుక్ మండల సమీకృత ఆఫీస్ కాంప్లెక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి లోపల మొత్తం శుభ్రం చెయ్యాలనీ మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐని సన్మానించిన మాజీ ఎంపిటిసి..



**దేవరకద్ర జులై 18 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లాలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ అనంతయ్యను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాజీ ఎంపిటిసి ఉస్కిల్ల వెంకట్రాములు దేవరకద్ర జెట్టి రాజు మరికల్ రఘు మాజీ వార్డు మెంబర్ చెన్నప్ప తదితరులు సిఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇనగండ్లలో క్షయ వ్యాధి క్యాంప్ నిర్వహణ

**సి.బెళగల్** : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.బెలగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మిథున్ న్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సి.బెలగల్ మండలంలోని ఇనగండ్ల గ్రామంలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన క్యాంపు నిర్వహించారు. గ్రామంలో 104 వాహనంతో వద్ద 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు బిపి, షుగర్, ఆయాసం దగ్గు లక్షణాలున్న వారికి గల్ల పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులకు ఉచితంగా ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి, పోషకాహారం కోసం ప్రతినెల 1000 రూపాయల ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. క్షయ అంటువ్యాధి కనుక తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరు నెలల్లోపు టీబి వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర, చిన్నయ్య, ఏఎన్ఎం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్.. వేరు వేరుగా లోకేష్.. జగన్‌తో రహస్య భేటీ

**బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగింది**

**కేటీఆర్ సమాధానం చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్**

**హైదరాబాద్ :** కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్..వేరు వేరుగా లోకేష్..జగన్ తో రహస్య భేటీ బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగిందని దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేసారు.ఎం రేవంత్ మీలాగా సాటు మాటు మీటింగులు పెట్టడు సాటు కి సంసారం చేసిది మీరు..బురద జల్లేది మా పైనా..?అని ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం గాంధీ భ్జవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పదేళ్లలో కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏం జరిగింది అనేది ప్రజలకు తెలుసు . అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కి పట్టం గట్టారు. . పదేళ్లలో కేసీఆర్ సచివాలయం రాలేదు .. ప్రజల మధ్య తిరగలేదు డిల్లీకి వెళ్ళి కేంద్రాన్ని కలిసింది లేదు కేసీఆర్ . అధికారం పోయే సరికి.. షాక్ లో ఉన్నారు. పదేళ్లు రాజభోగాలు అనుభవించి... ఇప్పుడు లేకపోయేసరికి షాక్ లో ఉన్నారు . సీఎం రేవంత్..కేంద్రం తో నిధులు సమకూర్చుకోవాలి.సీఎం గా వాళ్ళ బాధ్యత వాళ్ళు నెరవేర్చడం తప్పా..? . సీఎం తో పాటు ఉత్తం..శ్రీధర్ బాబు కూడా ఉన్నారు బిఆర్ఎస్ వాళ్లకు కళ్ళు దొబ్బినయా..? అని ప్రశ్నించారు. కండ్లు కనపడటం లేదనిపిస్తుందిమీకు బాధ్యత లేదు... బరువు లేదుమాపై ప్రజలు పెట్టిన బరువు..బాధ్యతలు తీర్చే పనిలో ఉన్నాం మీరు ఫార్మ్ హౌస్ లో పడుకున్నారు అని...మమ్మల్ని కూడా ఫార్మ్ హౌస్‌లో

# గద్వాల జిల్లా ను డ్రగ్స్ రహితగా మారుద్దాం

**మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వెయ్యాలి**

**జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలల పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జులై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగినది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ అధ్యక్షుడు రిషికేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ వి లక్ష్మీనారాయణ ని జోగులాంబ గద్వాల జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు సంధ్య బాబు కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారం ప్రహరీ క్లబ్ ను ఏర్పాటు చేసి జిల్లాలో డ్రగ్స్ రూపం మాపడంలో జిల్లా అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి బావి భారత పౌరులను తీర్చిదిద్దంలో వంతు పాత్రను పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు సంధ్య బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు,ఆయా మండల జవహర్ బాల్ మంచ్ అధ్యక్షులు రాజేష్, మోహన్,నరసింహ తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

## ప్రజా జ్యోతి వార్త ఎఫెక్ట్

# పిఎసిఎస్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 18 (ప్రజా జ్యోతి):** గురువారం యూరియా, ఇతర ఎరువుల కోసం పిఎసిఎస్ కార్యాలయం ముందు రైతులు పడిగా పలు కాస్తున్నారని ప్రజా జ్యోతి పత్రికలో వచ్చినటువంటి వార్తకు జిల్లా అధికారులు స్పందించి శు క్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సంచిత్ గగ్వార్ నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయాన్ని దఎరువుల నిలువలను రైతులకు పంపిణీ చేసిన రికార్డులను తనిఖీ చేసి వివరాలను అడగ్గా సంబంధిత అధికారి సరైన సమాధానం చేప్పక పోవడంతో జాయింట్ కలెక్టర్ అహసహనం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువుల కొరత రానీయరాదని ప్రభుత్వం ముందుగానే హెచ్చరించిన అందుకు తగినంత నిలువలు ఎందుకు మెయింటెనెన్స్ చేయలేదని వచ్చిన ఎరువులని రికార్డులో నమోదు చేసిన వివరాలుకు పొంతన లేదు అని వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తికి ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఫర్టిలైజర్ సప్లై లైసెన్స్ కలిగిన డీలర్ల యజమానులతో సమావేశం అయ్యారు. అయితే వారం రోజుల కిందట ఎరువుల సప్లై లైసెన్స్ కలిగిన డీలర్లు యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సరఫరా చేసిన యూరియాను ఇక్కడి రైతులకు ఇవ్వకుండా కర్ణాటక సరిహద్దులో గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి అక్కడ యూరియాను పక్క రాష్ట్రాల రైతులకు బస్తాకు 150 రూపాయల దాదాపు 200 రూపాయలకు అమ్ముకుంటున్న విషయాన్ని మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన దుకాణం నిల్వలపై తనిఖీ చేయగా తేడాలు రావడంతో జరిగిఉదని అందుకు ప్రాతమిక చర్యలగా దాదాపు వారం రోజులపాటు లైసెన్స్ రద్దు చేసి ఎరువుల కయవిక్రయాలు జరుపకుండా షో కాస్ట్ నోటీసు జారీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి తెలిపారు. మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంలో యూరియా కొరత ఉంది అన్నది అవాస్తవమని,యూరియా కొరత ఉన్నట్లు వస్తున్న పుకార్లు అవాస్తవం రైతులు ఎవరు నమ్మవద్దని,రైతులకు యూరియతో పాటు అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని,రైతులు దాదాపు 3 నెలలకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు ఒకే సారి తీసుకెళ్ళి స్టాక్ చేసుకోవద్దు, అవసరమైనంత తీసుకెళ్ళలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ రైతులకు సూచించారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచుతామని ఎవరైనా ఫర్టిలైజర్ యజమానులు బస్తాపై ఉన్న ధర కంటే ఎక్కువ చెల్లించాలని డిమాండ్ చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి రైతులకు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి మండల పూజా

**హస్వామివారిని దర్శనం చేసుకున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 18 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేసి 41 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా స్వామివారి ఆలయ ప్రాంగణంలో మండల పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకంతో పాటు ఆలయంలో గణేశ పూజ,కలశ పూజ,మండల పూజా హెూమ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేష్ చారి,వేద పండితులు రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో అర్చకులతో కలిసి వైభవంగా నిర్వహించారు. మండల పూజా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు హెూమంలో పాల్గొనగా వారిచే వేద పండితులు రాఘవేంద్ర ఆచారి పూర్ణాహుతి చేయించారు. అనంతరం మంత్రి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేష్ చారి,శ్యాంసుందర్ జ్యోషి,కిష్టాచారి,వంశీ జ్యోషి,మారుతి సూపర్ మార్కెట్ యజమాని రఘు ప్రసన్న భట్,దామోదర జ్యువెలర్స్ యజమాని రమేష్ దంపతులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసార కాస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి**

**నాటు సారా తయారు కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు**



**కల్వకుర్తి జులై 18 (ప్రజా జ్యోతి):** నాటు సారా స్థావరాలపై ఉక్కుపాదం మోపి,ఎక్కడ సారా తయారు,అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు. కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలో దొంగల గుట్ట తండా,జేపల్లి,పోచమ్మ తండా ల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అలాగే వంగూర్ మండల కేంద్రంలో సోమ్లా తండా నుండి కోనేటిపురం వరకు బైక్ పై అక్రమంగా సారా రవాణా చేస్తున్న కొర్ర దీప్లా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 14 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని,కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. దాడులలో సిబ్బంది రఘు,నార్య,మహేష్,పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక,మట్టి లభ్యతపై చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జూలై18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక,మట్టిని అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు కావలసిన ఇసుక మట్టి లభ్యతపై కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు అవసరమైన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను,ఎనిమిది ట్రాక్టర్ల మట్టిని అందించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు.ట్రాక్టర్ ఇసుకకు రూ.100లు,మట్టికి రూ.400లు చొప్పున వసూలు చేయాలన్నారు.వినియోగదారులు సంబంధిత తహసిల్దార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు.ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సరఫరా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాల్సిందిగా, ప్రతి ట్రాక్టర్ పంపిణీకి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేసి,తగిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అవసరమైన ఇసుక,మట్టి వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు కనిష్ట ధరలకు అందజేస్తోందని తెలిపారు.ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఈ వనరులను వినియోగించుకొని,త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఏ.డి.మైన్స్ వెంకట రమణ,డిపిఓ నాగేంద్రం,ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి, భూగర్భ జల శాఖ అధికారి మోహన్ రావు,ఉద్యాన శాఖ అధికారి అక్బర్,మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను సకాలంలో అందించాలంటూ మాజీ ఎమ్మెల్యే రాస్తారోకో





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 18 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని రైతులకు సకాలంలో యూరియాతో పాటు ఇతర ఎరువులను అందుబాటులో ఉంచాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో యూరియా ఇతర ఎరువులను అందుబాటులో ఉంచి రైతు బంధు,రైతు బీమా పథకాలతో రైతులకు అండగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలోని 167 జాతీయ రహదారిపై యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని రైతులకు సకాలంలో యూరియా,ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో,నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో రైతులు యూరియా ఇతర ఎరువుల కోసం రోడ్డు ఎక్కిన సందర్భాలు లేవు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు బంధు, రైతు బీమా, యూరియా సంచులు ఇతర ఎరువుల కొరత లేకుండా రైతులకు అండగా ఉన్న ప్రభుత్వం భారాస ప్రభుత్వం అని తెలిపారు. ప్రస్తుత 18 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా,కరెంట్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది అని విమర్శించారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంటే ఎంత దిగిపోతే ఎంత అని తీవ్రంగా విమర్శించారు. రైతులకు యూరియా,కరెంట్, ఎరువులు ప్రతి ఒక్క రైతుకు అందే విధంగా వారికి అండగా ఉంటామని లేని యెడల ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా ఎండ కడతామని తెలిపారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

**:చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య**

గద్వాల జూలై18(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో చేరుటకు జియో ట్యాగ్ నెంబరు కలిగిన చేనేత కార్మికులు నిత్యం పనిలో ఉంటూ నిర్దేశించిన మేర చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయగలిగి,పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకంలో నమోదైన వారు మరియు18 సం.వయసు నిండిన వారు ఈ పథకానికి అర్హులనీ తెలిపారు.భరోసా పథకం క్రింద చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం సంవత్సరానికి గరిష్టంగా రూ.18,000లు, సహాయ కార్మికుడికి రూ.6000లు,వేతన మద్దతును అందించడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రామాణిక వీవ్స్ లేబుల్ ప్రత్యేకమైన లోగోతో ప్రతి తెలంగాణ లేబుల్ చేయబడిన ఉత్పత్తికి నేత గుర్తింపుతో రూపొందించబడినది కనీసం నాణ్యత ప్రమాణాలను నిర్ధారిస్తుంది.కావున జిల్లాలోని చేనేత కార్మికులు ఫామ్ ఏ,ఫామ్ బి నింపి వీటితో పాటు వీవర్,కార్మికుని యొక్క రెండు ఫొటోలు,ఆధార్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జతచేసి ఈ నెల 25 లోగా చేనేత జోలి శాఖ కార్యాలయం,రూం నెం.ఎఫ్-28,మొదటి అంతస్తు నందు సమర్పించాలని ఆయన తెలిపారు.ఇతర వివరములకు 9573730056, 9666922281ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

## నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికితే ఇవ్వగలరు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** గోవర్ధన్ తండ్రి రామాంజనేయులు ఉదండపురం గ్రామం ఇటిక్యాల మండలం జోగులాంబ గద్వాల జిల్లా గత నాలుగు రోజుల క్రితం నేను హైదరాబాద్ నుండి మా గ్రామానికి వస్తున్నప్పుడు బస్సులో టెన్త్ మెమో మరియు ఇతర జిరాక్స్ సర్టిఫికెట్స్ పోయాయి ఎక్కడైనా కనిపిస్తే ఈ నెంబర్లకు ఫోన్ చేయగలరు 99122 955 64 నా పైచదువులకు చాలా అవసరం.హాల్ టికెట్నెంబర్

## గ్రీన్ బోర్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ :(టౌన్) జులై 18 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కూచుకుళ్ల మహదేవ్‌పేట, గంగారం, వెల్గొండ గ్రామాల లోని ప్రైమరి మరియు అప్పర్ ప్రైమరి పాఠశాలలకు 5 గ్రీన్ బోర్డులను పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయా గ్రామాల ప్రజలు,పాఠశాలల సిబ్బంది ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అవగాహన లేని ఎమ్మెల్యే దొరకడం దురదృష్టకరం

**ఎంపీ అరుణమ్మను విమర్శించే అర్హత ఎమ్మెల్యేకి లేదు..**

**నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి**

**దేవరకద్ర జులై 18 ప్రజాజ్యోతి** దేవరకద్ర నియోజకవర్గానికి ఒక కనీస అవగాహన లేని ఎమ్మెల్యే దొరకడం చాలా దురదృష్టకరం అని కనీసం ఎలా మాట్లాడాలో కూడా తెలియని ఎమ్మెల్యే దేవర కద్రకు దొరికినందుకు సిగ్గు పడుతున్నాం అని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వా డీ భవనం ఏ నిధులతో నిర్మిస్తున్నారో కూడా కనీసం పరిజ్ఞానం లేకపోవడం ఆయన అవగాహన లోపానికి నిదర్శనం అని ఆయన అన్నారు. సొమ్ము ఎవరిది.. అంటున్నావు కదా.. సొమ్ము ప్రజలది.. నీది కాదు.. నీ ఇంట్లోంచి ఇస్తున్నది కాదు ఆ సొమ్ముతోనే కదా మీరు సోకులు పడేది మాయ మాటలు చెప్పి అధికారంలోకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే.. గుడ్డిలో మెల్లగా ఎమ్మెల్యే అయ్యింది మీరు.. అసలు ఎమ్మెల్యే అవుతానని మీరు కూడా ఊహించి ఉండరు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు పదవొచ్చిందని ఎగిరెగిరి పడుతున్నావ్ అని ఆయన అన్నారు. నా నియోజకవర్గానికి వచ్చి అన్నావ్.. కదా.. ఈ నియోజకవర్గ ప్రజలే కదా మా అరుణమ్మను ఎంపీగా గెలిపించింది నీ ఒక్కడి జాగీరు అయినట్లు మాట్లాడటం కరెక్ట్ కాదు కదా అని ఆయన అన్నారు. దేవరకద్రకు ఇది కావలి అని మీరు ఎనడైనా మా ఎంపీ ని కలిసారా..? అని ఆయన అడిగారు. కనీసం ఒక రిప్రెసెంటేషన్ ఇచ్చిన ముఖమేనీ నీది- కౌకుంట్ల అండర్ బ్రిడ్జి మేము మంజూరు చేసాం దేవర కద్రలో రోబో, రూబీ ల కోసం మా ఎంపీ కేంద్రమంత్రి కీ రిప్రెసెంటేషన్ ఇచ్చింది కదా- అభివృద్ధి అంతా నువ్వు చేసేదే అయితే అంగన్వాడీ భావనానికి వచ్చే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ని స్టేట్ గౌర్నమెంట్ వని కూడా కనీస అవగాహన లేదా..? కేంద్ర ప్రభుత్వ నిధులతో ఓ అభివృద్ధి పని ప్రారంభిస్తుంటే.. ఒక ఎంపీగా అరుణమ్మను పిలవాలన్న మినిమమ్ సెన్స్ నీకు లేదా..? ఆ విషయం కూడా నీకు తెలియక పోవడం సిగ్గు చేటు ఒక ఎమ్మెల్యే తోటి ఎంపీ కి సమాచారం ఇవ్వాలన్న సెన్స్, ప్రోటోకాల్ తెలియక పోవడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు.దనీకు అంత చిత్తశుద్దే.. ఉంటే.. దేవరకద్ర అభివృద్ధిపై నీకు చిత్తశుద్దే ఉంటే.. ఏనాడైనా నా నియోజకవర్గానికి కేంద్రం నుంచి ఈసాయం కావాలని ఎంపీగారిని అడిగావా..? కనీసం ప్రతిపాదనలు పంపావా..? అసలు నీకు అవగాహన ఉంటే కదా..? ప్రజల సొమ్ము తింటున్నది మీరు కదా..?- ప్రజల సొమ్మే కదా.. వాటితోనే ఇచ్చిన హామీలు నెరవేర్చు మరి మహిళలకు 2500 భృతి ఏది నిరుద్యోగులకు 4000 భృతి ఏప్పుడిస్తావ్ పెళ్లి చేసుకుంటే మహిళలకు తులం బంగారం ఎప్పుడిస్తావ్ పెన్షన్లు 4000 ఎప్పుడు పెంచుతావ్ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు కానీ సొమ్ము మాది అంట యాడుందయా నీ సొమ్ము... ఉన్నదంతా ఊడ్చుకు నాకుతున్నారు అని ఆయన అన్నారు. కానీ దేవరకద్ర అభివృద్ధికి, నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం మా ఎంపీగా అణుక్షణం పాటుపడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర నిధులు, తన ఎంపీ నిధులతో




నియోజకవర్గంలో తనకు తొచిన అభివృద్ధి పనులన్నీ చేస్తున్నారు..? మీకు కనిపిస్తలేదా..? నిన్ననే అజ్జకొళ్లులో 30 లక్షలతో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైన్లు పూర్తి చేసుకున్నాం.. ప్రారంభించుకున్నాం కూడా. గ్రామాలలలో ఐమ్యాక్స్ లైట్లు, సీసీ రోడ్లు- కమ్యూనిటీ భవనాలు కురుమూర్తి ఆలయ అభివృద్ధికి ప్రసాద్ స్కీంలో చేర్చి నిధులివ్వాలని కేంద్రానికి ప్రతిపాదనలు కౌంకుట్ల అండర్ పాస్ కోసం కేంద్రానికి ప్రతిపాదనలు దేవరకద్రలో ఆర్వోబీ , ఆర్ యూబీ ఇబ్బందులు పరిశీలన, కేంద్రానికి ప్రతిపాదనలు ఇలా ఒకటేమిటి చెప్పకుంటూ పోతే దేవరకద్ర అభివృద్ధి జరుగుతున్నదే మా ఎంపీ వల్ల...నువ్వు చేసిందేముందో చెప్పు, పనికిమాలిన హడావుడి తప్ప ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. నవోదయ దేవరకద్రలో పెట్టండి అన్నావ్ కదా.. కేంద్రం నుంచి వస్తున్న నిధులతో ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు జరుగుతుంటే.. ఇక్కడ ఎందుకు కనీసం శంకుస్థాపనలు జరగడం లేదని అని ఆయన తెలిపారు. పనులను కావాలని అడ్డుకుంటున్నది నీవు కాదా...? అమృత్ స్కీమ్ కింద కోత్తకోటలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామంటే అడ్డుకుంటావ్, బోయపల్లిలో ఇదే పనులు ప్రారంభం కానియ్యవ్ ఉమ్మడి జిల్లా మొత్తంగా అన్ని మున్సిపాలిటీలలో అమృత్ స్కీమ్ 2.0 కింద మంజూరైన నిధులతో పనులు ప్రారంభమైతే.. దేవరకద్ర నియోజకవర్గంలో ఎందుకు ప్రారంభం కాలేదు.. నీ నిర్లక్ష్యం కాదా..? నీ చేతకాని తనం కాదా..? దీనికి ముందు ఎమ్మెల్యేగా నువ్వు ప్రజలకు సమాధానం చెప్పాలి, చెప్పి తీరాలి అని ఆయన డిమాండ్ చేశారు. కొంచమైనా సిగ్గుండాలి. అర్హత ఉండాలి నీకు ఏం అర్హత ఉందని అభివృద్ధి గురించి మాట్లాడడానికి, అరుణమ్మ గురించి మాట్లాడడానికి ఒక సీనియర్ మంత్రిగా, సుధీర్ఘం కాలం పాలు ఎమ్మెల్యేగా, ఇప్పుడు ఎంపీగా పనిచేస్తున్న మా గొప్ప నాయకురాలు అరుణమ్మ గురించి కనీసం మాట్లాడే అర్హత నీకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. అరుణమ్మ ఈ జిల్లాకు ఏం చేసిందో.. ఏం చేస్తుందో ఇక్కడి ప్రజలందరికి తెలుసు అందుకే కదా.. మీరు ఏడుగురు ఎమ్మెల్యేలున్నా.. అరుణమ్మనే ప్రజలు ఎంపీగా ఎన్నుకున్నది. అరుణమ్మ కాలిగోటికి కూడా మీరు సరిపోరు ఆ విషయం తెలుసుకుని మసులుకుంటే మంచిది. అని ఆయన హితువు చెప్పారు. అవాకులు, చవాకులు పేలితే ఊరుకునేది లేదు జీఎంఆర్ ఖబర్దార్.. నోరు అదుపులో పెట్టుకోండి మాట్లాడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఘన సన్మానం

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 18:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్: జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీ ఖరగ్ పూర్ లో సీటు సాధించిన మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గ్రామస్తులు శు క్రవారం నాడు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రఘు యాదవ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మా గ్రామానికి చెందినవిద్యార్థి ఉత్తమ ప్రతిభతో ఐఐటి ఖరగ్ పూర్ లో సీటు సాధించడం అభినందనీయమని మా గ్రామానికి చెందిన విద్యార్థికి సీటు రావడం గర్వంగా ఉందని అన్నారు. శుక్రవారం విద్యార్థికి కుటుంబ



సభ్యులతో కలిసిగ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటయ్య, అంజలయ్య, కృష్ణ, చెన్నయ్య, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు కు కావలసిన స్థలాన్ని పెగ్ మార్కింగ్ చేస్తూ సబ్ డివిజన్ సర్వే సర్వేయర్ల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ జూలై 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కోయిల్ సాగర్ ప్రాజెక్ట్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పనులపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ సంబంధించి రెవెన్యూ,ఇరిగేషన్ భూ సేకరణ సంబంధించి రికార్డులను వెరిఫై చేసి సమగ్రమైన నివేదికలతో వచ్చే సమావేశానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం భూసేకరణ ఎంతవరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు కు కావలసిన స్థలాన్ని పెగ్ మార్కింగ్ చేస్తూ సబ్ డివిజన్ సర్వే సర్వేయర్ల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు మిడ్జిల్ తహ సిల్దార్ సహకరించాలని అన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు నివేదికలను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు ఏ.డి.కిషన్ రావు, దేవరకద్ర, సి.సి.కుంట, కౌకుంట్ల, మిడ్జిల్ తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ భవన్ వద్దు ఎస్సీ స్టడీ సర్కిల్ భవనం నిర్మించాలి



**మహబూబ్ నగర్ జూలై 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బహుజన మహానీయుల శోభా యాత్ర జిల్లా అధ్యక్షులు పాతూరి రమేష్ అధ్వర్యంలో శుక్ర వారం మహబూబ్ నగర్ ఎంపీ డి.కే.అరుణమ్మ ని వారి ఆఫీసులో కలిసి అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూ భవనం కట్టడానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని , ఆస్థలంలో ఉర్దూ భవనం నిర్మిస్తే మా దళిత సమాజానికి చాలా ఇబ్బంది అవుతుందని ఆస్థలం 1995లో ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ వారు అంబేద్కర్ కళాభవనం నిర్మాణం కొరకు కెటాయించి అక్కడ కళాభవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని మిగతా కాళీ స్థలంలో ముందు ముందు అక్కడ దళిత సామాజిక వర్గం పిల్లలకు స్టడీ సర్కిల్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయేటట్లు ఇతర భవన నిర్మాణాలు చేపట్టెటట్లు సహకరించాలని సూచించి వినతి పత్రం మసర్పించడం జరిగింది. ఎం.పి. సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అక్కడ ఉర్దూ భవనం నిర్మాణం బహుజన మహానీయుల శోభా యాత్ర జిల్లా అధ్యక్షులు పాతూరి రమేష్, జిల్లా కోఆర్డినేటర్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఎస్సీ ఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాంకి రమేష్, జై భీమ్ జిల్లా అధ్యక్షులు కాలే నరెందర్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ పార్టీ మారడంతో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

-కోవర్టులు బిఆర్ఎస్ నీ వీడడం సంతోషకరం

**జడ్చర్ల : జూలై 18 (ప్రజా జ్యోతి)**
జడ్చర్ల మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత ఏడవ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి లు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీని వీడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో జడ్చర్ల బిఆర్ఎస్ పట్టణ నాయకులు పార్టీ శ్రేణులు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పాత బజార్లోని గాంధీ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత స్వలాభం కోసం పార్టీ మారిందని ఆరోపించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుణ్యాన కౌన్సిలర్ గా గెలిచి మారిన సమీకరణ నేపథ్యంలో చైర్మన్ గా ఎన్నికై నాలుగు నెలలు గడవకముందే నమ్మకద్రోహం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అమ్ముడుపోయారని. 7వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన ఉమాదేవి ఏనాడు కూడా వార్డు అభివృద్ధిని పట్టించుకోకపోగా ఆమె భర్త గుండు వెంకటేష్ తన భూములను కాపాడుకోవడానికే అధిక ప్రధాన తెచ్చేవారని గుండు వెంకటేష్, గిరి, వల్ల బిఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ ఓటు బ్యాంకు పడిపోయిందని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుండు వెంకటేష్ మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత పార్టీ మారడం



సంతోషకరమని 2023 ఎన్నికల్లో ఈ కోర్టుల వల్లనే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఓటమిపాలయ్యారని ఇలాంటి కోవర్టులు పార్టీని వీడడం పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని అన్నారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రజాదరణ పొందిన నాయకుడని నలుగురు పార్టీ నష్టం ఏమీ లేదని కొందరు పార్టీ మారిన పార్టీకి కొత్త రక్తం నింపే శక్తి లక్ష్మారెడ్డికి ఉందని ఏమైనా కోవర్టులు పార్టీని వీడడం సంతోషదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహమ్మద్ సుభాన్, శ్రీనివాస్ యాదవ్, అంజిబాబు, మహమూద్, ఫరూక్, ప్రేమ్ కుమార్, బాలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకుదెరువు కోసం వలస పోతే భూములు మాయం

ఎకరం భూమిని మాయం చేసిన అధికారులు

కాసులకు కక్కృతి పడుతున్న అధికారులు

అధికారులు తప్పు చేయడం మల్ల అధికారులు సరి చేయడం చాలా విడ్డూరంగా ఉంది కదా

వడ్డేపల్లి మండలం జులేకల్ గ్రామంలోని సంఘటన

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:**బతుకు దెరువు కోసం వలస వెలుతే మాభూములు మాయం చేసిన అధికారులు ఇది ఎక్కడో జరిగిన సంఘటన కాదు ఇది మన తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని జులేకల్ గ్రామంలోని జరిగిన సంఘటన ఇలాంటివన్నీ కొన్ని కొన్ని సంఘటనలు సినిమాలలో చూస్తూ ఉంటిమి భూములు కబ్జా చేయడం చెరువులు కబ్జా చేయడం రాజకీయ నాయకులకు తొత్తుగా ఉండి అధికారులు కాసులకు ప్రకృతి పడి పేద ప్రజల భూములను ఇతరుల పేరు మీద చేస్తూ ఉండేవారు,అదే సంఘటన మన గద్వాల జిల్లాలో జరిగిన సంఘటన కూడా అదే వడ్డేపల్లి తహసీల్దార్ ఆఫీసులో గతంలో కూడా ఇటువంటి సంఘటన జరిగినట్లు వినికిడి. ప్రస్తుతం జూలకల్లు గ్రామంలో జరిగిన సంఘటన ఇది.జులేకల్ గ్రామానికి చెందిన బజరన్న పేరు మీద సర్వే నెంబర్ 252/సి ఎకరం మూడు గంటలు పట్టా భూమిని జులేకల్ గ్రామ శివారులో సదరు జులకల్ వ్యక్తి దగ్గర 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు అట్టి భూమి తన పేరు మీద రికార్డులలో ఎక్కించుకున్నాడు.ఆ వ్యక్తి కొన్ని సంవత్సరాల క్రితం వలస వెళ్లాడు.ఆ భూమిని స్థానిక వ్యక్తులకు కౌలుకిస్తూ ఇ చ్చాడు.అప్పుడప్పుడు జులకల్ గ్రామానికి వస్తు తన పొలాన్ని చూసుకుంటూ కౌలుదారులకు అప్పజెప్పూ వెళ్లేవాడు. 2010 తర్వాత మాన్యువల్ సిస్టం పోయి కంప్యూటర్ పద్ధతి వచ్చినది అట్టి కంప్యూటర్లో సదరు బజారన్న అనే వ్యక్తి వలస వెళ్ళాడు కాబట్టి ఈ విషయం తెలియక కంప్యూటర్ లో ఎక్కించుకోలేదు. స్వతహాగా అధికారులు కూడా అట్టి భూమిని కంప్యూటర్లో ఎక్కించలేదు.అదే అదనుగా కొందరు స్థానికులు బజారన్న అను వ్యక్తి వలస వెళ్లిన వ్యక్తి కాబట్టి ఇక్కడ ఇతను గూర్చి పట్టించుకునే వాడు లేడని,అతను భూమిని తలా పాపం తిల పిడికెడు అన్న విధంగా అధికారులతో కుమ్మక్కై తలా ఇంత తమ పేర్లలో ఎక్కించుకొని రికార్డుల్లో ఎకరం



భూమిని మింగేశారు.కానీ ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఇప్పటికీ ఆ భూమి భజరన్న వారసుల ఆధీనంలోనే ఉన్నది.ఈ మధ్యనే బజరన్న వారసులు తహసిల్దారు ఆఫీసుకువెళ్లి రికార్డులలో వెతకగా తమ పేరు గల్లంతయిందన వాస్తవం గ్రహించి తెల్లమోహం వేసుకోవడం వారి వంతైంది.ఇక్కడ గ్రహించాల్సిన విషయం ఏంటంటే ఏ వ్యక్తి అయినా సరే పట్టా భూమిని కొనుగోలు చేసి వలస వెళితే ఆ భూములను స్వహా చేయడమేనా ? ఎంతోమంది రాజకీయ నాయకులు ఎన్నోచోట్ల వేరే రాష్ట్రాల్లో కూడా భూములను కొనుగోలు వ్యక్తి కొనుగోలు చేసిన భూమిని స్థానికులు మింగేయడమేనా అడిగేవారు లేరనా ఈ దారుణాలు.అధికారులు కూడా కాసులకు కక్కుర్తిపడి వలసదారుల భూములను ఇతరుల పేర్లపై ఎక్కించడం ఎంతవరకు సమంజసమని ప్రజలనుకుంటున్నారు. కాసులకు లాలూచిపడి తప్పులు చేసేది అధికారులే మళ్ళీ మీ ఆధారాలతో కోర్టుకు వెళ్లండంటూ రైతులకు చావు కబురు చల్లగా చెప్పేది పేదరైతులు కోర్టులచుట్టు ఆఫీసులచుట్టు చెప్పులు అరిగేలా తిరిగుతూ విసిగి వేసారిన సందర్భాలు ఇప్పటికీ ఎన్నో ఉన్నాయి. అట్టి వాటిని సాధించుకోలేక కోర్టుఖర్చులు భరించలేక తనువులు చాలించిన రైతులు కూడా ఉన్నారు. ఈ తప్పిదాలకు బాధ్యులైన అధికారులను శిక్షించే ఉన్నత అధికారి లేడా అవినీతి చేసే అధికారులపై చట్టపరమైన చర్య తీసుకోబడును అంటూ పై అధికారులు చెప్పే మాటలు రాతలకే పరిమితమా కావున ప్రతుత సంబంధిత జిల్లాస్థాయి అధికారులైన ఇట్టి తప్పిదాన్ని సరిచేసి అలా ఎక్కించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోని రికార్డుల్లో తమ పేరున చేయాలని సదరు భూ యజమాని వారరాసులు తమ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## మంత్రి సమక్షంలో అంబేద్కర్ సంఘానికి ప్లాటు స్థలాన్ని అప్పగింత

ప్రత్యామ్నాయంగా మరోచోట ప్లాటు కేటాయింప చేస్తా

మంత్రి వాకిటి శ్రీహరి హామీ



**నర్వ జూలై 18 ( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎస్సీ కమ్యూనిటీ భవనం ముందున్న ప్లాట్ నెంబర్ వన్ సీనియర్ పాత్రికేయులు ఆంజనేయులు కు గత 15 ఏళ్ల క్రితం అధికారికంగా కేటాయించిన ప్లాటును, అంబేద్కర్ సంఘ సభ్యులు, ఎస్సీ కమ్యూనిటీ ప్రజలంతా ఆ స్థలాన్ని సంఘానికి ఇవ్వాలని గత కొన్నాళ్లుగా కోరుతూ వివాదాస్పదంగా ఉండెను, అట్టి ప్లాట్ జాగా సమస్య ఇరువురు మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ఆదేశాల మేరకు సంఘ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇటీవల సమావేశమై చర్చించు కొని ఇరువురు రాజీ కుదుర్చుకోవడం జరిగింది, ఈ విషయంపై ఇరువురు, రాసుకున్న ఒప్పంద పత్రాలను, మక్తల్ లోని మంత్రి చేతుల మీదుగా అందజేయడం సంఘస్తులందరూ కలిసి తీసుకోవడం జరిగింది, ఈ సమస్యను అందరూ కలిసి రాజీమార్గంలో పరిష్కరించు కోవడంతో అందరిని అభినందిస్తూ. ప్లాటును ఉదార స్వభావంతో సంఘానికి అప్పగించి నా సీనియర్ రిపోర్టర్ ఆంజనేయులు ను మంత్రి శాలువాతో సన్మానించి అభినందించారు, దీనికి విలువైన ప్లాటు జాగాకు ఫలితంగా మరోచోట ఎక్కడైనా ప్రభుత్వ ప్లాటు ఉంటే దానికి బదులుగా కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని మీ అందరూ సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి, శరణప్ప, అంబేద్కర్ సంఘ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సంఘం మండల నూతన ఉపాధ్యక్షుడుగా రామూర్తి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** ఇటిక్యాల మండల కేంద్రం లో శుక్రవారం మండలం లోని ఆయా గ్రామాలలో ఉండే నాయి బ్రాహ్మణుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్ను కోవడం జరిగింది మండల కమిటీ నూతన ఉపాధ్యక్షుడుగా పెద్దదిన్నె గ్రామానికి చెందిన రామూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం రామూర్తిని శాలువ పూలమాల తో సన్మానం చేశారు.మండల నూతన ఉపాధ్యక్షుడు రామూర్తి మాట్లాడుతూ,నాయి బ్రాహ్మణుల అభ్యుదయం కోసం సంఘం అభివృద్ధికి కోసం తనవంతు కృషి చేస్తాను అన్నారు. నూతన ఉపాధ్యక్షుడు రామూర్తి కి మండలం లోని నాయి బ్రాహ్మణులు శుభాకాంక్షలు తెలిపారు.